బస్సు వస్తున్నదంటే చాలు, ఒకటే గోల, అరుపులు, కేకలు, తొక్కిసలాట, కుమ్ములాట.

ఆడ, మగ భేదం లేదు, పిల్ల పెద్ద తేడా లేదు. జాలి, సానుభూతి అనే పదాలకు ఆస్కారమే లేదు.

తోసుకుంటూనో, తొక్కుకుంటూనో బస్సు ఎక్కాలి. సీటు సంపాదించాలి. అదీ కిటికీ పక్కనే అయితే మరీ హాయి.

బస్సుకు అభిముఖంగా పరుగెత్తి కిటికీ చువ్వల సాయంతో పైకి ఎగబ్రాకి కందువావో, కర్చీఫో సీట్లో పడేసేవారు కొందరు. బస్సు ఆగీ ఆగక ముందే తలుపు మీదకు పడిపోతున్నారు.

"వెనక్కి వెళ్లండి.. తలుపు తెరవనీయండి" అంటూ కండక్టరు అరుపులు.

డ్రైవరు సీటు పక్క కిటికీ గుండా కొందరు బుట్టలు, సంచులు లోపలికి పంపుతున్నారు. చిన్న చిన్న పిల్లల్ని కూడా ఆటుగుండానే ఎక్కిస్తున్నారు.

ఆ తొక్కిసలాటలో వెళ్ళడానికి సాహసించలే కపోయాన్నేను. మరో బస్సుకో, మరో బస్సుకో వెళ్ళచ్చు లెమ్మనుకుని బస్టాండ్‌లో ఆ భాగవతం చూస్తూ నిల్చుండిపోయాను.

బస్సు వచ్చిన అయిదు నిమిషాలలోనే జనంతో కిక్కిరిసిపోయింది బస్సు. ఆ జనంలో గుండా కండక్టర్ ఎలా బస్సు వెనక సీటు దాకా వెళ్తాడో, ఎలా అందరికీ టిక్కెట్లు ఇస్తాడో అర్థం కాలేదు నాకు. అతడు పడబోయే అవస్థ గురించి కాసేపు ఆందోళన పడ్డాన్నేను. అతగాడి మీద మనసులోనే జాలిపడ్డాను.

అంతలోనే ఆ బస్సు వెళ్ళిపోయింది. మరో బస్ వచ్చింది. మళ్ళీ అదే తంతు. నేనలాగే వుండిపోయాను.

మా స్నేహితుడు ఒకతనికి యాక్సిడెంట్ అయిందని, హాస్పటల్‌లో చేర్చారని టెలిగ్రాం రావడంతో అతన్ని పరామర్శించి రావటానికి బయల్దేరాన్నేను.

అతని పరిస్థితి ఎలా వుందోనన్న ఆందోళనగా వున్నా మరో రెండు బస్సులు వచ్చి వెళ్ళాక ఇక ఉపేక్షించలేక అప్పుడే వచ్చి ఆగిన ఇంకో బస్సులోకి అతి కష్టం మీద ప్రవేశించగలిగాన్నేను.

కండక్టర్ సీటు వెనక వైపు అయిదో వరసలో నాకు సీటు కూడా దొరకడంతో నిశ్చింతగా కూర్చున్నాను. రెండు గంటల ప్రయాణం.

మిత్రుడి గురించి ఆలోచిస్తున్న నాకు• హఠా

"బస్సులో సీటుకోసం ప్రాణాలు తీసుకునే వరకూ వచ్చారు. చూడండి, 'ఏం మనుషులో! ఏం ఆవేశాలో, అర్థంలేని తగూలు" అన్నాడు నా పక్కన కూర్చున్న మనిషి. నా అభిప్రాయం ఏమిటో అర్థంకాని విధంగా తలాడించాను. ఆ విషయం గురించి సంభాషించడం ఇష్టం లేదన్నట్టు చేతిలో వారపత్రికను తెరిచాను.

అర్థం చేసుకున్నట్టున్నాడు పక్కవ్యక్తి. మౌనంగా కళ్ళు మూసుకుని సీట్లో వెనక్కి వాలాడు. వేగంగా వెళ్తున్నది బస్సు.



పెనుమాక
నాగేశ్వరరావు

త్తుగా అరుపులు, కేకలు వినపడినై. అటుగా చూశాను. ఎవరో ఇద్దరు వ్యక్తులు సీటు గురించి తగూ పడ్తున్నారు.

"కండవా వేశాను.. కన్పించడంలా" గద్దిస్తూ అన్నాడు నల్లగా పొడుగ్గా వున్న ఓ వ్యక్తి. పంచ కట్టుకుని, పొడుగు చేతుల తెల్ల చొక్కా తొడుక్కున్నాడు.

"నేను ఎక్కేసరికి నీ కండవా లేదు. నే కూర్చున్నా" మొండిగా చెప్పేడు సీట్లో కూర్చున్న మరొకతను. గళ్ళ పేంటు టీ షర్టు వేసుకున్నాడతను.

"అయితే కండవాకి కాళ్ళు వచ్చినయ్ కాబోలు" ఉక్రోషంగా అడిగాడు పంచ కట్టుకున్నతను.

వినన్నట్లు కూర్చుండిపోయాడు పేంటువాలా.

"చదువుకోంగానే సరికాదు... బుద్ధుండాల"

..........

"సిగ్గు లేని నా...."

"మాటలు మీరేనంటే నాలుక్కోసేస్తా... ఏమను కుంటున్నావో" ఆవేశంగా సీట్లోంచి లేచాడు గళ్ళ షర్టతను.

మాటలు దాటి చేతులు పైకి లేచినై. ఒకళ్ళ చొక్కా ఒకరు పట్టుకుని లాగటం మొదలుపెట్టారు.

తంతానని ఒకడంటే పొడుస్తానని ఒకడన్నాడు. అంతదాకా వచ్చేసరికి నలుగురయిదుగురు కలగ చేసుకుని సర్ది చెప్పేరు. బలవంతాన ఇద్దర్నీ విడదీసి దూరం చేశారు.

డ్రైవరు, కండక్టరూ వచ్చారు. బస్సు కదిలింది. మరో పది నిమిషాల వరకూ ఆ ఇద్దరూ ఎవరికి వారే పక్క వారితో ఏవేవో చెప్పుకుంటున్నారు.

వూరు దాటే ముందు బస్సు ఆగిపోయింది. పావుగంటలోపుగానే టిక్కెట్లు ఇచ్చే కార్యక్రమం పూర్తిచేశాడు కండక్టర్. బస్సు వేగంగా కదిలింది.

"బస్సులో సీటు కోసం ప్రాణాలు తీసుకునేవరకు వచ్చారు... చూడండి... ఏం మనుషులో... ఏం ఆవేశాలో... అర్థం లేని తగూలు" రహస్యంగా నాకు మాత్రమే వినిపించేటట్లు అన్నాడు నా పక్కన కూర్చున్న మనిషి.


నా అభిప్రాయం ఏమిటో అర్థంకాని విధంగా తలాడించాను. ఆ విషయం గురించి సంభాషించడం ఇష్టం లేదన్నట్టుగా చేతిలో వారపత్రికను తెరిచాను.

అర్థం చేసుకున్నట్టున్నాడు పక్క వ్యక్తి. మౌనంగా కళ్ళు మూసుకుని సీట్లో వెనక్కి వాలాడు.

వేగంగా వెళ్తున్నది బస్సు. కిటికీ పక్కనే కూర్చున్నందువల్ల గాలి చల్లగా తగుల్తున్నది. హాయిగా కళ్ళు మూతలు పడ్డయ్ నాక్కూడా.

* * *

అర్థాంతరంగా పెద్ద శబ్దం చేస్తూ బస్సు ఆగిపోయింది. ఆ శబ్దానికి నిద్రాభంగం కలిగింది నాకు. కళ్ళు తెరచి చూసేసరికి అసంఖ్యాకంగా నిలచి వున్న వాహనాలు కనపడినై. ఓ రెండు, మూడు నిమిషాలకే మా బస్సు వెనక ఇంకా కొన్ని బస్సులు, కార్లు వగైరా ఆగిపోయినై.



బస్సులో సీటుకోసం ప్రాణాలు తీసుకునే వరకూ వచ్చి ఆగిపోయారు.

బిందెడు నీళ్ళకోసం ప్రాణాలు తీసేసుకున్నారు!

నాకు తటస్థపడిన రెండు సంఘటనల్తో మనసు వికలమయింది. మనుషుల మీదనే అసహ్యం కలిగింది. రోడ్డుమీద వెళ్తున్న మనుషులను చూస్తుంటే రోత పుట్టింది.

స్కూటర్‌వాలాలు, ద్విచక్ర వాహనాల వారందరూ దారి చూసుకుని దూసుకుపోతున్నారు ముందుకు. అప్పుడే వచ్చిన వాహనాలవారు హారన్లు మోగించడం మొదలుపెట్టారు.

బస్సులోంచి ఒక్కొక్కరే దిగడం మొదలుపెట్టారు. డ్రైవరు కూడా దిగడంతో బస్సులో నుంచి దాదాపు సగం మంది పైగా దిగేశారు. నేను కూడా వాళ్ళ ననుసరించాను కాలక్షేపం కోసం, కాళ్ళ తిమ్మిర్లు తగ్గించుకోవడం కోసం.

ట్రాఫిక్ ఆగిపోయిన కారణం ఆ చెవిన, ఆ చెవిన పడి నా చెవికి పాకింది.

ఆ వూళ్ళో గత మూడు రోజులుగా మున్సిపల్ కుళాయిల్లో నీరు రాని కారణంగా ప్రజానీకం సౌకర్యార్థం వాటర్ టాంకుల్తో నీరు సరఫరా చేస్తున్నారట.

మూడు రోజులుగా నీళ్ళకు కరువు పడ్డ ప్రజలు బిందెలు చేత పుచ్చుకుని టాంకర్ దగ్గరకు పరుగులు పెట్టారట.

కథ మామూలే. మళ్ళీ బస్టాండ్ దగ్గరి భాగవతమే తోసుకోవటాలు, త్రొక్కిసలాటలు.

అరుపులు-కేకలు- తిట్లు- శాపనార్థాలు.

వాటికి తోడు బిందెల మోతలు.

అన్నింటిని అధిగమించి పోట్లాట కొట్లాట దాకా చేరుకున్నదట.

ఆ కొట్లాటలో ఆవేశం ఎక్కువైపోయి వూడిన జడ ముడిని పట్టించుకోకుండా అపరకాళిలా అవతల వ్యక్తి మాడు మీద ఇత్తడి బిందెతో బాదిందట ఒక వీర వనిత.

ఎదురు దాడిగా బిందె దెబ్బ తిన్న మనిషి ఉగ్రురాలై అమాంతం ఆమె గొంతు పుచ్చుకుని కసిగా పిసికిందట. ఎలాంటి పట్టు చిక్కిందో చచ్చూరుకుంది ఆ ప్రాణి.

అంతే, ఏడుపులు, కేకలు. ఆ ప్రదేశమంతా భయానకంగా మారిపోయింది.

ఎండిపోతున్న గొంతులు గుర్తుకురాలేదు. పిడచ కట్టుకుపోతున్న నాలుకలూ గుర్తుకురాలేదు. సగం పైగా పరుగు లంకించుకు పారిపోయారు.

మిగిలిన వాళ్ళంతా చోద్యం చూస్తూ నిలబడ్డారు.

గుంపులోంచి రకరకాల కామెంట్లు ప్రారంభం అయినై.

చంపిన మనిషి వణికిపోతూ విరుచుకుని వెనక్కు పడిపోయింది.

అదంతా నాటకం అన్నారట కొందరు. చంపెయ్యండి దాన్ని కూడా అంటూ ముందు కురికారట కొందరు.

టాంకర్లో నీళ్ళు రోడ్డు మీద కారిపోతున్నై. నీళ్ళను ఎవరూ పట్టించుకోలేదు.

ఊరు వూరంతా కదిలి వచ్చారు. పోలీసులు వచ్చారు. రోడ్డంతా జన సందోహం... ఆ కారణంగా వాహనాలన్నీ ఆగిపోయినై.

మరి కాసేపటికి ఇంకొందరు పోలీసులు, పై అధికారులు కూడా వచ్చారు.

మెల్లగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేశారు. వాహనాలు ఒక్కొక్కటీ కదలసాగాయి. వందల సంఖ్యలో ఆగిపోయిన వాహనాలు అన్నీ అక్కడ్నుంచి కదిలి వెళ్లేసరికి నా ప్రయాణం మామూలు కంటే మరో రెండు గంటలు అదనంగా కొనసాగింది.

బతుకుజీవుడా అనుకుంటూ బస్సు దిగి రిక్షా ఎక్కేను. హాస్పిటల్ వైపు వెళ్తున్నాను.

బస్సులో సీటు కోసం ప్రాణాలు తీసుకునేవ

రకు వచ్చి ఆగిపోయారు. బిందెడు నీళ్ళ కోసం ప్రాణాలు తీసేసుకున్నారు.

నాకు తటస్థపడిన రెండు సంఘటనల్తో మనసు వికలమైంది. మనుషుల మీద అసహ్యం కలిగింది. రోడ్డు మీద వెళుతున్న రకరకాల వ్యక్తుల్ని చూస్తుంటే రోత పుట్టింది. తీవ్రమైన అసహనానికి గురయ్యాను.

ఆలోచనల మధ్యనే రిక్షా ఆసుపత్రి ముందర ఆగింది.

గేటుదాటి హాస్పిటల్ లోపల ప్రవేశించాను. వార్డు వగైరాల గురించి వాకబు చేస్తుండగానే మరి కొందరు మిత్రులు కనిపించారు. వాళ్ళ సహాయంతో స్నేహితుడున్న వార్డు లోపలకు చేరుకున్నాను.

దాదాపు పాతిక దాకా బెడ్లు వున్నాయ్ అక్కడ.

అతనిప్పుడు పలకరిస్తే పలికే స్థితిలో లేడు. తగిలిన దెబ్బల కారణంగా కోమాలో వున్నాడు. మధ్య మధ్యలో మూలుగుతున్నాడు. ఒక్కోసారి పెద్దగా కేకలు పెడుతున్నాడు. చేతులు, కాళ్ళు విసర ప్రయత్నిస్తుంటే పక్కనున్నవారు బలవంతాన ఆపుతున్నారు.

యాక్సిడెంట్ ఎలా జరిగింది, ఎక్కడ జరిగింది వగైరా వగైరా వివరాలడిగి తెలుసుకున్నాను.

అతడి పరిస్థితి చూసి చాలా బాధ కలిగింది. డాక్టర్లు వస్తున్నారు, చూస్తున్నారు. వాళ్ళల్లో వాళ్ళు ఏవేవో మాట్లాడుకుంటున్నారు.

"ఏంసార్... మా వాడి కండిషన్ ఏమిటి" అని మాలో ఎవరడిగినా

"ఇప్పుడే ఏంచెప్పలేం... కనీసం రెండు రోజులు వెయిట్ చేయాలి" అని చెప్పారు డాక్టర్లు.

పరిస్థితి తెలిసేవరకూ అక్కడే వుండాలని నిశ్చయించుకున్నాను. కాస్సేపు మిగిలిన మిత్రులందర్తో మాట్లాడాను.

పేషెంట్ బెడ్ పక్కనే స్టూలొకటి లాక్కుని కూర్చున్నాను.

అతడి ముఖం వంకే చూస్తూ కూర్చున్న నాకు ఎన్నెన్నో జ్ఞాపకాలు, మరెన్నో సంఘటనలు, మా ఇద్దరి అనుభవాలు... అన్నీ ఒక్కసారిగా గుర్తుచ్చి కళ్ళు చెమరుస్తున్నై. ఉబికి వస్తున్న దుఃఖాన్ని బలవంతంగా ఆపుకుంటూ కూర్చున్నాను. నన్ను నేనే సముదాయించుకుని నాకు నేనే సమాధానపరచుకుని, ధైర్యం కూడదీసుకుని కూర్చున్నాను.

ఒక్కసారి ఆ విశాలమైన గది నంతా పరికించి చూశాను. పంకాలన్నీ నల్లగా మురికి పట్టి వున్నా స్పీడుగా తిరుగుతూ చక్కని గాలి నిస్తున్నయ్.

అక్కడున్న పాతిక బెడ్ల మీద పేషెంట్లు వున్నారు. ప్రతి ఒక్కరి పక్కన కనీసం ఇద్దరికి తక్కువ కాకుండా సపర్యలు చేస్తూనో, కొద్దిగా కోలుకున్న వాళ్ళని పరామర్శిస్తూనో వున్నారు.

'ఎవరి హడావుడి వారిది. ఎవరి ఆదుర్దా వారిది. ఎవరి కష్టాలేమిటో... పాపం' అనుకున్నాను మనసులో.

"సార్.. మీ దగ్గర బ్రెడ్ వుందా... మా వాణ్ణి కొనుక్కు రమ్మని పంపేను. ఇంకా రాలేదు. పిల్లవాడు ఆకలని ఏడుస్తున్నాడు... మా వాడు రాగానే అది మీరు తీసుకుందురుగాని" వెనక్కి తిరిగి చూశాను ఆ మాటలంటున్న వ్యక్తి కేసి.

"భలేవాడివయ్యా... మళ్ళీ ఇయ్యాలేంది ఈ భాగ్యానికి. పసి పిల్లాడికి ఆకలేస్తుంటే ఆ మాత్రం తీసుకుపెడితే ఏం పోతుంది... తీసుకో... తీసుకెళ్ళయ్యా... పాలు కూడా వున్నయ్. పిల్లాడు తాగుతానంటే తీసుకెళ్ళు..." అనునయంగా అంటూ బ్రెడ్ అతని చేతిలో పెట్టిందామె.

అందుకుని వడివడిగా వెళ్ళాడతగాడు.

"మీరూ కూర్చోండి... ఎంతసేపని నిలబడతారు పాపం" తను కూర్చున్న చిన్న స్టూల్లోనే ఓ మూలకు జరిగి పక్క నున్న వ్యక్తిని కూర్చోమంటున్నాడు నాలుగో నంబరు బెడ్ వద్ద ఓ వ్యక్తి.

**రాబందులు**

"ఇవాళ మనింటికి బోల్డంత మంది చుట్టాలొస్తున్నారు కాని మీరందరు నీట్‌గా తయారవ్వండి" అన్నది భార్య.

"ఎందుకు? వాళ్ళేమయిన మనల్ని [illegible] టారా?" అడిగాడు భర్త.

— పి.సురేష్

"అదసలే చిన్న స్టూలు. ఇద్దరం ఏం కూర్చుంటాంలే. పరవాలేదు. మీరు కూర్చోండి"

"గంట నుంచీ అలాగే నిలబడే వున్నారు. నేను ఇప్పటిదాకా కూర్చునే వున్నాగా... మీరు కూర్చోండి పాపం... కాసేపు" అంటూ స్టూలును అతని ముందుకు తోశాడా వ్యక్తి.

కృతజ్ఞతగా చూసి కూర్చున్నాడు అప్పటివరకూ నిలబడ్డ వ్యక్తి.

డాక్టర్ రావడంతో లేచి నిలబడ్డాను. కుడి చేతికి వరుసగా మూడు ఇంజక్షన్లు చేశారు. 'సెలేన్ బాటిలివ్వండి. పెట్టి వెళ్తాను" అడిగారు డాక్టర్. అప్పటికే అయిదు బాటిల్స్ పెట్టేశారు. ఇంక లేదు. ఎలా... వెళ్ళి తీసుకువచ్చే టైం లేదు. అయినా ఒకడు పరుగెట్టేడు బయటకు.

అంతలోనే ఓ యువకుడు సెలేన్ బాటిల్ డాక్టరు గారికి అందించాడు. ఆయన పని ముగించుకుని వెళ్ళిపోయారు.

"మా ఫాదర్ కని తెచ్చింది మా దగ్గర ఇంకా రెండు బాటిల్స్ వున్నయ్ లెండి. మీరు తెచ్చి ఇవ్వండి పరవాలేదు" చెప్పేడతను.

కేవలం మూడు, నాలుగు గంటల్లో అక్కడున్న వాళ్ళల్లో సగం మంది పరిచయం అయ్యారు.

వాళ్ళు ఎవరి కోసం హాస్పిటల్‌లోకి వచ్చారో... వారికి ఏం ప్రమాదం జరిగిందో... ఎలా జరిగిందో... ఏం పని చేస్తుంటారో ఇలాంటి వివరాలన్నీ తెలిసినై.

గంటకో ఇద్దరం, ముగ్గురం చొప్పున మారుతూ మిత్రుడి దగ్గర కూర్చున్నాం. మిగిలిన గంట గేటు బయట కబుర్లలో కాలక్షేపం చేస్తూ అలా అలా తెల్లవార్లూ నిద్రపోకుండానే గడిపేం.

అక్కడి వార్డులో వారంతా యాక్సిడెంట్లకు గురైన వాళ్ళే కావడంతో మా కబుర్లన్నీ ఎక్కువ యాక్సిడెంట్స్ గురించీ, వాహనాల గురించీ, స్పీడ్ డ్రైవింగ్ గురించీ, గతుకుల రోడ్ల గురించి, డాక్టర్ల గురించి... ఇలా... చాలా విషయాల మీద సాగింది.

మర్నాడు మధ్యాహ్నానికే మా వాడి పరిస్థితి మెరుగైందని, ప్రాణాపాయం తప్పిందని డాక్టర్లు చెప్పడంతో మేమంతా హాయిగా ఊపిరి పీల్చుకున్నాం. సంతోషంతో పొంగిపోయాం.

మిత్రుడి తల్లి, భార్య, ఆనందంతో మా దగ్గర కన్నీళ్ళు పెట్టుకున్నారు. వాళ్లని ఓదార్చి మేమంతా హోటల్లో భోజనాలు చేసి వాళ్ళిద్దరికి కూడా పార్శిల్ తీసుకువెళ్ళాం. బలవంతంగా ఆ ఆడవారిద్దరి చేత కూడా భోజనం చేయించాం. మా మాట కాదన్లేక ఎంగిలి పడ్డారు వాళ్ళు.

సాయంత్రానికి కొంచెం కళ్ళు తెరిచి చూడడం ప్రారంభించాడు మిత్రుడు.

అందరం ఆనందించాం. "నేను ఇంటికి తిరిగి వెళ్లి ఆఫీసుకు ఓ వారం సెలవు పెట్టి మళ్ళీ వస్తా" నని వాళ్ళతో చెప్పి తిరుగు ప్రయాణం అయ్యాను రాత్రి పది గంటలకు.

నాతోపాటు మరో ఇద్దరు మిత్రులు కూడా తిరుగు ప్రయాణం అయ్యారు.

బయల్దేరేముందు క్రితం రాత్రి పరిచయమైనవారిక్కూడా చెప్పి వాళ్ళ వాళ్ళని పరామర్శించి ధైర్యం చెప్పాను.

నా మాటలు వింటున్నప్పుడు వాళ్ళ ముఖాల్లో కనిపించిన వెలుగు నాకు కొండంత తృప్తి నిచ్చింది.

హాస్పిటల్ నుంచి బయటపడ్డాం మిత్రులం ముగ్గురం.

మనసులో రకరకాల ఆలోచనలు సుడులు తిరుగుతుండగా మిత్రులిద్దరికీ వీడ్కోలు చెప్పి నేను ఎక్కవలసిన బస్ ఎక్కాను.

మనుషులందరూ మంచివాళ్లేననిపించింది. అయితే... ఆ మంచితనం, మానవత్వం కష్టాల్లో కనిపిస్తున్నది. సుఖాల్లో కనుమరుగవుతున్నది అనిపించింది.

కష్టాల్లో మనుషులు మనుషుల్లాగే వుంటూ సుఖాల వేటలో మాత్రం మృగాలయిపోతున్నారు! కష్టాలే కోరుకుందామా? సుఖాలు కూడా కలిసికట్టుగా పంచుకుందామా?

మనుషులమైతే ఎప్పుడూ మనుషులుగానే వుందాం.